www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

శనివారం


12 ఏప్రిల్ 2025



MD's Foreword

**Raghupathi Uppula**

**USM SERVICES PRIVATE LIMITED**





## హనుమాన్ చాలీసా

శ్రీ గురు చరణ సరోజ
రజ నిజమన ముకుర సుధారి ।
వరణౌ రఘువర
విమలయశ జో దాయక ఫలచారి ॥
బుద్ధిహీన తనుజానికై
సుమిరౌ పవన కుమార ।
బల బుద్ధి విద్యా దేహు
మోహి హరహు కలేశ వికార ॥

జై జై జై హనుమాన గోసాయీా ।
కృపా కరహు గురుదేవ కీ నాయీా ॥
యహ శత వార పార కర కోయీా ।
ఛూటహి బంది మహా సుఖ హోయీా ॥
జో యహ పఢై హనుమాన చాలీసా ।
హోయ సిద్ధి సాఖీ గౌరీశా ॥


తులసీదాస సదా హరి చేరా ।
కీజై నాథ హృదయ మహ డేరా ॥





# హనుమాన్ జన్మదిన శుభాకాంక్షలు

www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
శనివారం
12 ఏప్రిల్ 2025

విలేఖరులు కావలెను


కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు
జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను.
తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు..
సమకాలీన రిజకీయాలు, సామాజిక
అంశలపై అవగాహన ఉండి..
రియగల వారికి 'కలంజ్యోతి'
సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003



- ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు
- మెట్రో రెండో దశ విస్తరణ ప్రతిపాదనల పురోగతిపై ఆరా
- రూ.24,269 కోట్ల అంచనాలతో కేంద్రానికి నివేదించిన రాష్ట్ర సర్కార్
- కేంద్రంతో పాటు చెరి సగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్ ప్రతిపాదనలు

3లో

కొత్తగా ఎయిర్ పోర్టు నుంచి యంగ్ ఇండియా స్కిల్ డెవెలప్మెంట్ యూనివర్సిటీ వరకూ

# ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# ఏసీబీ చిక్కిన ట్రెజరరీ అధికారి



కలంజ్యోతి, జగిత్యాల : జిల్లా కేంద్రంలో ఏసీబీ అధికారుల దాడులతో ఒక్కసారిగా జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగులు ఉలిక్కిపడ్డారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ట్రెజరరీ సెక్షన్లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న రఘు రూ.7000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఓ వ్యక్తి తనకు ట్రెజరీ తరఫున మంజూరైన డబ్బుల లావాదేవీల్లో ప్రతిఫలంగా ఉద్యోగి లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రఘును లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డట్లు అధికారులు తెలిపారు.

6లో

# నేడు చిన్నజయంతి

## ముస్తాబైన కొండగట్టు





Dhruv Bharadwaj

కలంజ్యోతి
3
శనివారం 12.04.2025 General News

# ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో

## సీఎం రేవంత్ రెడ్డి



**కలంజ్యోతి, హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రోను ఫ్యూచర్ సిటీ వరకు విస్తరించాలని నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని సీఎం ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు అధికారులు వివరించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.), రాయదుర్గంకోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్పటాన్చెరు (13.4 కి.మీ.), ఎల్బీ నగర్హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్గా ఈ ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవెలప్మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్ఖాన్పేట వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు. హెచ్ఎండీఏతో పాటు ఎఫ్ఎస్డీఏ ను (ఫ్యూచర్ సిటీ డెవెలప్మెంట్ అథారిటీ)ని ఈ రూట్ మెట్రో విస్తరణలో భాగస్వామ్యులను చేయాలని చెప్పారు. ఈ సమీక్షలో సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పాల్గొన్నారు.



## అభయాంజనేయ స్వామి

# విగ్రహా ప్రతిష్ట

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల ఎక్స్ రోడ్ లోని నూతనంగా నిర్మించిన శ్రీ శివ పంచాయతన అభయాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు . ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు వేదమంత్రోచ్ఛరణలతో మధ్య అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా పూర్ణాహుతి అనంతరం అన్నప్రసాదం భక్తులకు అందజేశారు. విగ్రహ దాత నేరెళ్ల నరసింహ రెడ్డి, ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, మల్లేశం, రాజేశం, శంకరయ్య, రాములు, రమేష్ , బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆలయాల శంకుస్థాపన మహోత్సవం

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని రామన్నపేట లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నూతన ఆలయాలకు శంకుస్థాపన చేశారు. ముందుగా అగ్నిప్రతిష్ఠ, వాస్తుహోమం,శిలాన్యాసం, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆలయంలో శ్రీ కోదండ రామచంద్ర స్వామి, శ్రీ సత్యనారాయణ, సరస్వతి దేవాలయ నిర్మాణం కోసం ఆలయ అర్చకులు వకుళాభరణం నర్సయ్య శంకుస్థాపన వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగమల్ల రమేష్ జ్యోతి, రాజేందర్ వనజ, రామేశ్వర్ రావు జలజ, రామాంజనేయులు సుచిత్ర, సురేందర్ విజయ,వాస్తు నిపుణులు అంజన్న తదితరులు పాల్గొన్నారు.







# మహిళల ఆచూకీ కనుగొన్న పోలీసులు

**కలంజ్యోతి, నిర్మల్ :** జీవనోపాధి కోసం తునికకు తూనికాకు సేకరించేందుకు అడవిలోకి వెళ్లిన నలుగురు మహిళలు అడవిలో తప్పిపోయారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో వారిని గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. నిర్మల్ జిల్లా మామడ మండలం కప్పనపల్లి గ్రామానికి చెందిన నలుగురు మహిళలు రాజుల రాధ, కంబాల లింగవ్వ, గట్లమీది లక్ష్మి, బత్తుల సరోజలు దట్టమైన అటవీ ప్రాంతానికి తునికి ఆకులు సేకరణకు వెళ్లి దారి తప్పి అటవిలో తప్పిపోయారు. విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనాలు సంయుక్తంగా శుక్రవారం మూడు స్పెషల్ పార్టీ బృందాలతో అటవీ ప్రాంతం లో గాలింపు చర్యలు చేపట్టారు. పోలీస్ ఆధునిక సాంకేతిక వనరులు, డ్రోన్ లా సహకారంతో నలుగురు మహిళలను భీమన్న గుట్టపై గుర్తించారు. వారిని సురక్షితంగా వారి గ్రామానికి చేర్చారు. దాంతో పోలీసు సిబ్బందిని గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, ఆర్ ఐలు శేఖర్, రమేష్ , ఎస్ఐ లు, ఆర్.ఏసీలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, మహిళా సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



# పరామర్శించిన మాజీ మంత్రి

**కలంజ్యోతి, జగిత్యాల :** పట్టణంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సిటీ కేబుల్ అధినేత సూర్యంను మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. జగిత్యాలలోని కరీంనగర్ రోడ్డులో గురువారం రాత్రి సూర్యం ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడగా స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి పట్టణంలోని బుక వాడాలో స్థానిక నివాసంలో టీవీ సూర్య ఇంటికి వెళ్లి ప్రమాదం జరిగిన ఘటన, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.




# హనుమాన్ స్వాములకు అల్పాహారం వితరణ

**కలంజ్యోతి, జగిత్యాల :** సారంగపూర్ హనుమాన్ జయంత్ సందర్భంగా కొండగట్టు పాదయాత్ర ద్వారా వెళుతున్న స్వాములకు హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు పూదూరి శోభన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సురేష్, కానిస్టేబుల్ గొల్ల రవి, నరేష్, శరణ్య, సేవా సమితి నాయకులు రెడ్డి యువజన సంఘం అధ్యక్షులు ఉరుముల శరత్ రెడ్డి, ఉరుమళ్ళ రాజేందర్ రెడ్డి, మారం రవి, తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రాముఖ్యతను చాటిచెప్పిన మహనీయుడు పూలే

## కలెక్టర్ బి.సత్యప్రసాద్



**కలంజ్యోతి, జగిత్యాల :** చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్ లత మరియు కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జి.సునీత , కలెక్టరెట్ ఏఓ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు హరి అశోక్ కుమార్, మానల కిషన్, వివిధ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా జ్యోతిబా పూలే జయంతి

**కలంజ్యోతి, నిర్మల్ :**సామాజిక వేత్త మహాత్మ జ్యోతి బా పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్ట రేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మం లో భాగంగా అదనపు కలెక్టర్లు, ఇతర జిల్లా అధికా రులు జ్యోతి బా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి మహిళల విద్యకు ఆజన్మాంతం కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, మైనారిటీ అధికారి మోహన్ సింగ్, సీపీఓ జీవరత్నం, ఎల్డిఎం రామ్ గోపాల్, జిల్లా పరిశ్రమల మేనేజరు నరసింహారెడ్డి, వివిధ కుల సంఘాల నాయకులు నర్సాగౌడ్, భాస్కర్, ప్రభాకర్, మనోజ్, ముదుగు సత్యనారాయణ గౌడ్, ఇతర నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిబాపులే జయంతి వేడుకలు

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా గ్రంథాలయం వద్ద మహాత్మా జ్యోతిబాపులే విగ్రహాలకు పూలమాలలు వేసి 198 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జేఏసీ మండల చైర్మన్ డ్యాగల సారయ్య, మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, డాక్టర్ ఎదులపురం తిరుపతి, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మండల సురేందర్, ఆదరి రవీందర్, రేణికుంట్ల భిక్షపతి, కండే సుధాకర్, అంబాల చక్రపాణి, మాట్ల వెంకటస్వామి, పోగుల శ్రీకాంత్, గజ్జల సురేష్, మీసం మహేష్, మాడుగుల సంపత్ కుమార్ పాల్గొన్నారు.





## బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే కృషి

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**కలంజ్యోతి, జగిత్యాల :** బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మ జ్యోతిబాపూలే కృషి చేశారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు స్థానిక జ్యోతిబా పూలే పార్క్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ బీసీ సంఘం నాయకులు జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జ్యోతిబా పూలే ఉత్సవ కమిటీ కన్వీనర్లు మానాల కిషన్, మాజీ కౌన్సిలర్స్ పులి రాము, మాజీ యువజన నాయకులు గుండ మధు, బోగోజీ ముకేశ్ ఖన్నా, తోపారపు రజనీకాంత్, బొల్లి శేఖర్, అభి బ్రహ్మండబెరి, నరేష్, ముసిపట్ల లక్ష్మీ నారాయణ, కొక్కు గంగాధర్, గంగం జలజ, కస్తూరి శ్రీమంజరి పాల్గొన్నారు.



## పూలే సేవలు మరువలేనివి

**కలంజ్యోతి, జగిత్యాల :** దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహాత్మా జ్యోతిబా పూలే చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా మహాత్మ జ్యోతిబా పూలే పార్క్ పూలమాలవేసి ఘన నివాళులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీ జెడ్పి చైర్పర్సన్ దావా వసంత సురేష్, ముసిపట్ల లక్ష్మీనారాయణ, మానాల కిషన్, కొక్కుల గంగాధర్, ముఖేష్ కన్నా, దోమల రాజ్ కుమార్, భిక్షు, శ్రీ మంజరి,మాజీ కౌన్సిలర్లు, బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పూలే జయంతి

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నియోజకవర్గంలోని పలు మండలాలలో సామాజిక నేత మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం హత్నూర మండల్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హత్నూర తహసీల్దార్ పర్వీన్ షేక్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే అని వారు కొనియాడారు.

# సన్నం బియ్యం కంటే, భూ పంపిణీ చేయాలి



**కలంజ్యోతి, మల్యాల :** సన్న బియ్యం కంటే రాష్ట్రంలో భూ పంపిణీ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ శివ మహారాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నం బియ్యం పంపిణీ పథకాన్ని స్వాగతిస్తున్నామని, కేవలం సన్న బియ్యంతోనే పేదరికాన్ని నిర్మూలించలేమన్నారు. ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సమానంగా భూమిని పంపిణీ చేసినప్పుడే ప్రజలందరి ఆకలి తీరుతుందన్నారు. 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం ఏర్పడుతుందన్నారు. నిరుపేద నిత్య శ్రామిక ప్రజలు ప్రతిరోజూ కూలీ పని చేస్తేనే పుట గడవని కుటుంబాల ప్రజలు పోషకాహార లోపంతో రక్తహీనతతో అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దానికి కారణం ప్రభుత్వాల వివక్షపురితమైన నిర్లక్ష్య వైఖరియేనన్నారు. ప్రతి రేషన్ కార్డుదారునికి సన్నం బియ్యం తో పాటు నిత్యావసర వస్తువులు అయిన పప్పు, ధాన్యాలు, గోధుమలు, వంట నూనె, గృహ అవసరాలకు ఉపయోగపడే న్యూట్రిషన్ ఫుడ్ ను ప్రభుత్వాలు సబ్సిడీ తో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ బింగి అరుణ్ నేత, జిల్లా నాయకులు దూడ తిరుపతి, గంగరాజం, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## బీరప్ప ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

**కలంజ్యోతి, నర్సాపూర్ :** మండల పరిధిలోని లచ్చిరెడ్డి గూడెంలో కురుమ సంఘం నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప దేవాలయానికి తాజా మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం రూ.51 వేల ఆర్థిక సాయం అందజేశారు ఈ సందర్భంగా మహేష్ గుప్తా మాట్లాడుతూ.. అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం తన వంతుగా అందిస్తానని ఆయన తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ తాను అండగా ఉంటానని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఆదుకునేందుకు ప్రయత్నిస్తానని వెల్లడించారు. మిగితా వారు కూడా సమాజ సేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో కార్యశాల

**కలంజ్యోతి, నిర్మల్ :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ సంఘటన పర్వ్ లో భాగంగా సంఘటన సంరచనా ప్రభారిల నిర్మల్ జిల్లా వర్క్ షాప్ శుక్రవారంజరిగింది. జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు బస్వాపురం లక్ష్మీ నర్సయ్య హాజరయ్యారు. మండల అధ్యక్షులు, మండల సంరచనా ప్రభారీలకు మండల కమిటీ, యాక్టివ్ మెంబర్షిప్, బూత్ కమిటీలకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాం నాథ్, నగర్ నారాయణ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, పడిపెల్లి గంగాధర్, నల్లా రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు, సంరచనా ప్రభారీలు పాల్గొన్నారు.





## మారథాన్ వీరుడు అశోక్‌కు సత్కారం



**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఆటల పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మారథాన్ వీరుడు అశోక్ కుమార్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు టీ షర్ట్స్, ట్రెజర్స్ అందజేశారు. రామన్నపేట పూర్వ నివాసి కావడంతో గ్రామంపై అభిమానం ఎన్నడూ మరచిపోనని చిన్ననాటి నుండి కష్టపడి ప్రస్తుతము కామారెడ్డి జిల్లాలోను ఉంటూ ఆర్టీవో ఆఫీస్ లోపల పోలీస్ గా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా అశోక్ రాష్ట్ర స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ గోవింద్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు పుష్పలత, ఉపాధ్యాయులు మండల మాజీ మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అజారుద్దీన్ మాజీ ఎస్ఎంసి చైర్మన్ కోరుట్ల రవీందర్ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరంవిద్యార్థులను ప్రోత్సహించిన అశోక్ కుమార్ సతీమణి కవితలను ఘనంగా సన్మానించారు.



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి మండలంలోని వంగర, కొత్తకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగ పర్చుకోవాలని ఏపీఎం దేవానంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని అరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. దళారీ వ్యవస్థను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. సన్న రకం ధాన్యానికి కింటాకు రూ.500 రూ.లు చొప్పున బోనస్ ఇస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుమలత, సీసీ సదానందం, కోతి తిరుపతమ్మ, మాసవేని స్వరూప, కంకల బుజ్జి, ఐకేపీ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## జయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాల జిల్లా కొండగట్టులో మూడు రోజులు జరగనున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు. అనంతరం ఆలయ అధికారులతో ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. మాల విరమణ కోసం అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లను, భక్తులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని చెప్పారు. స్నానమారించే కోనేరుని పరిశీలించారు. ఎప్పటికప్పుడు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా అలాగే మంచినీరు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డీఎస్ పి రఘు చందర్, కొండగట్టు ఆలయ అధికారులు , జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ , వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.








# నేడే చిన్న జయంతి

**కలంజ్యోతి, మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిధిలోని ప్రముఖ కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి పుణ్యక్షేత్రంలో చిన్న జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. జయంతి సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా దీక్షపరులు కొండగట్టుకు తరలివచ్చారు. చాలా మంది స్వాములు తలపై ఇరుముడి ధరించి కాలినడకన ఎండను సైతం లెక్కచేయకుండా కొండపైకి చేరుకుని అంజన్నకు మొక్కలు సమర్పించారు. సామాన్య భక్తులు సైతం భారీగా తరలివచ్చారు. స్వామి వారికి తలనీలాలు సమర్పించి, పుష్కరిణి లో స్నానమాచరించిన అనంతరం అంజన్న దర్శించుకున్నారు.

**మూడు రోజుల పాటు వేడుకలు**

కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో శుక్రవారం నుండి చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఆదివారం వరకు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. వివిధ సుదూర ప్రాంతాల నుంచి లక్షలాది హనుమాన్ దీక్షాపరులు , భక్తులు కాలినడకన , వాహనాల మీద అంజన్న సన్నిధికి తరలి వస్తున్నారు. దీక్షాపరులు ఇక్కడ మాల విరమణ చేయటం అత్యంత పవిత్రంగా భావిస్తారు. కొండగట్టులో జరిగే ఉత్సవాలకోసం అంజన్న ఆలయ పరిసరాల్లో క్యూలైన్, బారికేడ్లు, ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలకు సుమారు 900 మంది తో పోలీసు బలగాలు షిఫ్ట్ పద్ధతిలో దిగువ కొండగట్టు, ఘాటు రోడ్డు, కొండ పైన , ఆలయంలో. దీక్ష విరమణ మండపం, ప్రసాద కౌంటర్, కోనేరు, పార్కింగ్ స్థలాలు, జె ఎన్ టియు, దొంగల మర్రి , ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్నారు . నేటి నుంచి సోమవారం వరకు ఆర్జిత సేవలు నిలిపి వేస్తున్నట్లు ఆలయ అధికారులు ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు . వాహన పూజలు, అబిషేకాలు , సత్యనారాయణ వ్రతాలు తదితర పూజలు ఉండవని భక్తులు సహకరించాలని కోరారు. మంగళవారం నుంచి ఈ సేవలు యథావిధిగా జరుగుతాయన్నారు. చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా వేలాదిగా తరలివచ్చి మాల విరమణ చేసే దీక్షాపరుల కోసం కల్యాణ కట్టలో ఏర్పాటు చేసిన మాల విరమణ మండపానికి స్వామివారి ఉత్సవ మూర్తులను తీసుకవచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈవో శ్రీకాంత్ రావు,



స్థాన చార్యులు కపిందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, జితేందర్, రఘు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

